


## ఎవడయ్యా 10 హెచ్‌పీ మోటర్ కావాలన్నది

ఎవుసానికి ఎవడయ్యా 10 హెచ్‌పీ మోటర్ కావాలన్నది. ఇక్కడ 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు పెడితెనే నీళ్లు పది మీటర్ల దూరం దుంకుతున్నయి. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి ఏం చేసుకోవాలే? చిన్న, సన్నకారు రైతులకు 5హెచ్‌పీ వాడుడే ఎక్కువ. భూమిల నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కాలం మంచిగ అవుతున్నది. అన్ని రకాల పంటలు పండించుకుంటున్నం. వెయ్యి ఫీట్ల బోర్లకు 10 హెచ్‌పీ మోటర్ అవసరం అయితది కానీ ఇక్కడ 100 నుంచి 200ల ఫీట్ల లోతులోనే నీళ్లు ఉన్నాయి. కాబట్టి ఇక్కడ ఆ మోటర్లు ఏం అవుసరం లేదు. కరెంటు రోజంతా ఉంటుంది. మాకు అవసరం ఉన్నప్పుడు బోరు వేసుకుంటున్నం. ఇబ్బందులేమీ లేవు. బంతి, మొక్కజొన్న, కూరగాయలు, మెంతికూర, టమాట పంటలు మంచిగ పండుతున్నయి.

– గుంటుకు వెంకటేశం, రైతు ముత్రాజుపల్లి, గజ్వేల్



## ధరణి తీస్తే దళారులు వస్తారు

సిద్దిపేట టౌన్, నవంబర్ 25: దేశానికి అన్నం పెటే రైతన్నలను గుర్తించి మహానేత సీఎం కేసీఆరే రైతుల భుములకు రక్షణగా ధరణి తీసుకువచ్చారు. పట్టా మార్పిడి పాస్ పుస్తకాల కోసం రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా పని కాకపోతుండే. అలాంటింది 15 నిమిషాల్లో రిజిస్ట్రేషన్, అరగంటలో ప్రాసీడింగ్‌తో సహా భూమి రికార్డు పట్టా పాసు బుక్కు ధరణితోనే సాధ్యమైంది. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి రైతులకు మేలు చేస్తున్న ధరణి తొలిగిస్తామని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనడం అవివేకానికి నిదర్శనం. భూములకు రక్షగా ఉన్న ధరణి తొలిగిస్తే దళారులు రాజ్యం ఏలుతారు. రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలతో భుములకు రక్షణ కల్పించిన కేసీఆరే నిజమైన రైతు పక్షపాతి. కాంగ్రెస్ ధరణి జోలికి వస్తే ప్రజలే తరిమికొడుతారు.

– గడీల భైరవరెడ్డి, రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు



# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి





హుస్నాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, భారీగా తరలివచ్చిన జనం

- హుస్నాబాద్‌కు రెండుసార్లు జాతీయ అవార్డులు
- పట్టణంగా ఎదగడం సంతోషంగా ఉంది
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- మరోసారి ఆశీర్వదిస్తే హుస్నాబాద్‌ను నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా
- హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 25: హుస్నాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణానికి రెండుసార్లు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయంటే అది ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కృషి అన్నారు. కరీంనగర్ ప్రజలు తిరస్కరిస్తే హుస్నాబాద్‌కు వచ్చి ఇక్కడి ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్న అభ్యర్థులను నమ్మొద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోయినట్లే..

2014, 2018 ఎన్నికల్లో పట్టణ ప్రజల మద్దతులో విజయం సాధించి పట్టణాన్ని అభివృద్ధి చేశానని, మరో అవకాశం ఇస్తే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ హామీ ఇచ్చారు. కరీంనగర్ ప్రజలకు పనికి రాని నాయకుడు ఇక్కడి ప్రజలకు ఎలా పనికొస్తాడని ప్రశ్నించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కోతలే..

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కోతలు, కరువు కాటకాలు విలయతాండవం చేస్తాయని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్‌తో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి తనను ఆశీర్వదిస్తే హుస్నాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్లు వాల సుప్రజానవీన్, పెరుక భాగ్యరెడ్డి, గూల్ల రాజు, బొల్లి కల్పనాశ్రీనివాస్, కొంకటి నళినీదేవి, గోవిందు రవి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు చిట్టి గోపాల్‌రెడ్డి, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, ఇంద్రాల సారయ్య, బొలిశెట్టి సుధాకర్, రవీందర్‌గౌడ్, కన్నోజు రామకృష్ణ, బండి పుష్ప, యాటకార్ల స్వరూప, విజయభాస్కర్, చిరంజీవి, వికాస్‌యాదవ్, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న ప్రతిపక్ష నేతలు



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

సిద్దిపేట, నవంబర్ 25: సిద్దిపేట పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు శనివారం ఉదయం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పట్టణానికి చెందిన బీజేపీ ఓబీసీ సెల్ జనరల్ సెక్రెటరీ దుదాటి మహేశ్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు మొకిడి రాజు ఆధ్వర్యంలో 15 మంది కాషాయ కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రమేశ్, శ్రీకాంత్, రాంలఖాన్, మనోజ్, చందు, శ్రీకాంత్, అజయ్, శ్రీధర్, సాయి, సాయి, శ్యాం తదితరులు ఉన్నారు.

### గులాబీ గూటికి ప్రతిపక్ష నేతలు

మంత్రి హరీశ్‌రావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. సిద్దిపేట పట్టణానికి చెందిన బీజేపీ యువజన నాయకుడు సుంకోజు హరీశ్, పలువురు యువకులు గులాబీ కండువా కప్పుకున్నారు. ఖాతా గ్రామం నుంచి బీజేపీ అధ్యక్షుడు చల్ల చిన్న తిరుపతిరెడ్డి, కత్తుల మధుసూదన్ రెడ్డి, దండు బాలయ్యముదిరాజ్, కొలిపాక రాజశేఖర్ మంత్రి సమక్షంలో కారెక్కారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు కోమండ్ల రామచంద్రారెడ్డి, దారం భగవాన్ రెడ్డి, సర్పంచ్ చల్ల దశమంత్ రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ పక్కా

- సిద్దిపేట ప్రజలు ..మా కుటుంబ సభ్యులు
- హరీశ్‌రావును భారీ మెజార్టీతో ఆశీర్వదించాలి
- సిద్దిపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత



నాసర్‌పురాలో కారుగుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత

సిద్దిపేట,నవంబర్25: సిద్దిపేట ప్రజలు తమకు ఓటర్లు కాదని, కుటుంబ సభ్యులుగా భావించి వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్నామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని 16, 31, 30, 32, 40, 43 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు, వైస్ చైర్మన్ జంగింటి కనుకరాజులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి ఆగిపోకూడదంటే మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. వేరే పార్టీకి అధికారం ఇస్తే ఢిల్లీ కేంద్రంగా పాలన సాగుతుందని, అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గాన్ని మొదటి స్థానం లో నిలిపిన మంత్రి హరీశ్‌రావుకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు. హరీశ్‌రావును గత ఎన్నికలకంటే మరింత మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రికి మద్దతుగా ప్రచారానికి వచ్చిన శ్రీనితకు మహిళలు మంగళహారతులు, పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా శ్రీనిత బీడీ కార్మికురాలితో ముచ్చటిస్తూ బీడీలు చుట్టారు.. కార్యక్రమంలో కౌన్సిలర్లు కవితాసంపత్‌రెడ్డి, బందారం శ్రీలతారాజు, బర్ల మల్లికార్జున్ సాకి అనంద్‌బాల్‌లక్ష్మి, ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, తస్లీమ్ బేగం, ఫాతిమాబేగం, పూర్ణిమాఎల్లం, కాటం శోభారాణి, ఉదర జయ, దాసరి బాల్‌లక్ష్మి, తెల్జీర్ రేఖ, బింగి బాల్‌లక్ష్మి, సాయిశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



బీడీలు చుడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న శ్రీనిత



కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న శ్రీనిత